## ఎంబిబిఎస్ డిగ్రీ పట్టా తల్లిదండ్రితో తో కలసి అందుకున్న కుమ్మరి శాలివాహన ముద్దుబిడ్డ ఆదునూరి పృథ్వీరాజ్



**కాప్రా (వాస్తవ తెలంగాణ న్యూస్):**మేడ్చల్ జిల్లా కాప్రా మండలంలో కుషాయిగూడ సోనియా గాంధీనగర్‌లో ఉండే ఆధనూరి సిద్దులు,సౌందర్య,ప్రథమపుత్రుడు ఆదునూరి పృథ్వీరాజ్, ఈరోజు ఎంబిబిఎస్ డిగ్రీ పట్టా తల్లి తండ్రి తో కలిసి అందుకోవడం జరిగింది ఈ చదువు పూర్తి అయినందున తల్లిదండ్రులు ఆనందానికి అవధులు లేవు ఇంకా ఉన్నత చదువులు చదివి ప్రజలకు సేవ చేయాలని శుభాకాంక్షలు తెలుపుతూ ఇంకా ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆశిద్దాం.

## ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి సిఐటియు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.:**సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్‌లో విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను తప్పకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు గాని రైతులకు గాని ఇతర హామీలన్నీ ఇచ్చినటువంటి రైతుల యొక్క హామీలను కూడా అమలు చేయాలని తెలిపారు. హామీలు ఇచ్చి ప్రజల మధ్య చిచ్చుపెట్టే సూచనల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటప్పుడు ఇచ్చిన మాటలు నిలబెట్టుకొని కార్మికులకు మంచి అవకాశాలు కల్పించాలని అలాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్మికులు రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. 26 వేల నెలకు జీతం ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడం సూచనీయమని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు మేము కూడా సిద్ధంగా ఉంటామని ఆయన డిమాండ్ చేశారు.

## వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ డీజీఎంకి వినతి పత్రం అందజేసిన బి.జె.ఆర్ కాలనీవాసులు



**కాప్రా, (వాస్తవ తెలంగాణ న్యూస్):** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జమ్మిగడ్డ ప్రాంత బి.జె.ఆర్ కాలనీలో గవర్నమెంట్ హాస్పిటల్ పక్కనే ఉన్న రోడ్ నెంబర్ 19 లో తాగునీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న కాలనీవాసుల ఆవేదన ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకుపోగా... ఎమ్మెల్యే డీజీఎం తో మాట్లాడి మంచినీటి సౌకర్యం కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఈ రోజు బి.జె.ఆర్ కాలనీ వాసులు అయినటువంటి ఎస్.ఏ.రహీం, గగన్ కుమార్, నర్సింహ్మా చారి, రవి నాయక్ మరియు నాగేష్ ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ని (కైలాసగిరి హౌసింగ్ బోర్డ్) కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇందుకు అనుగుణంగా డీ.జీ.ఎం స్పందిస్తూ మంచినీటి సౌకర్యానికై తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేస్తామని తెలపడం జరిగింది.

## "అధికారంలో ఒకలా, బయట మరోలా ఎందుకీ కాంగ్రెస్?"...

### ప్రజావ్యతిరేక విధానాలు మానుకోవాలని సూచించినా కౌకుట్ల చంద్రారెడ్డి



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:**మేడ్చల్ నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకుడు కౌకుట్ల చంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకుంటున్న నిర్ణయాలు విభిన్నంగా ఉన్నాయని విమర్శించారు. ప్రజలకు మేలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని ఆయన అన్నారు. "లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్‌ఆర్ఎస్) కింద నాగారం ప్రాంతంలో ఒక ప్లాట్ రెగ్యులరైజేషన్ ఫీజు సుమారు రెండు నుండి మూడు లక్షల రూపాయలు వస్తోంది. ఇది సాధారణ ప్రజలపై భారీ ఆర్థిక భారం వేస్తోంది," అని చంద్రారెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 2020లో ఎల్‌ఆర్ఎస్ పథకాన్ని ప్రవేశపెట్టింది, అనధికారిక లేఅవుట్లను క్రమబద్ధీకరించడానికి. ఈ పథకం కింద, ప్లాట్ యజమానులు రెగ్యులరైజేషన్ ఫీజులను చెల్లించాలి. అయితే, ఈ ఫీజులు ఎక్కువగా ఉండడం వల్ల, ప్రజలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా, నాగారం వంటి ప్రాంతాల్లో ఈ ఫీజులు భారీగా ఉండడం పెదా,మధ్యతరగతి,వారిని ఇబ్బంధులకుగురుచేసేలా, ప్రజల నడ్డి విరిచే పరిస్థితి కాంగ్రెస్ పార్టీ చేస్తుంది అని మాజీ చైర్మన్, బిజెపి నాయకులు చంద్రారెడ్డి అన్నారు.

# ఏప్రిల్ 4 నుండి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు..

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు వచ్చే నెల ఏప్రిల్ 4 తేదీ నుండి 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ బజారు రవీందర్ తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తాజా మాజీ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ వేద బ్రాహ్మణులు సలాక ఆత్రేయ శర్మ పుర ప్రముఖుల కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్ణయించారు. బుధవారం రోజు రామాలయం వద్ద జరిగిన పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. తూప్రాన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాస్ గుప్తా సభ లో ప్రకటించారు. ఏప్రిల్ 4న శుక్రవారం రోజు ఉదయం విశ్వక్సేన పూజ పుణ్యవచనం అంకురార్పణ ,5 తేదీన ధ్వజారోహణం,6 తేదీ ఆదివారం



రోజు ఉదయం 11 గంటలకు సీతారామ చంద్రస్వామి కళ్యాణోత్సవం అనంతరం వచ్చిన భక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో అన్న దాన కార్యక్రమం సాయంత్రం ఏడు గంటలకు అశ్వవాహన సేవ,7తేదీన సాయంత్రం ఏడు గంటలకు శేషవాహనసేవ, 8వతేదీన హనుమంత సేవ,9న ఉదయం గరుడసేవ, గోపాల కాలువ లు, సాయంత్రం గజవాహన సేవ,10వ తేదీన హంసవాహనసేవ, 11న సాయంత్రం చంద్రప్రభ వాహన సేవ, 12వ తేదీన సాయంత్రం పొన్న వాహన సేవ, 13వ తేదీ ఉదయం రథోత్సవం ,చక్రస్నానం మొదలగు కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీకౌన్సిలర్లు పుర ప్రముఖులు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం మందుమూల పరమేశ్వర్ రెడ్డి





**కాప్రా, నాచారం (వాస్తవ తెలంగాణ న్యూస్):**మేడ్చల్ జిల్లా కాప్రా మండలం నాచారం కార్యక్రమంలోసీఎంఆర్‌ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని లిఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డిలిపేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోకాట మధు 60 వేలు, దెండి నరసింహారెడ్డి 33,వేలు ఫాతిమా షబానా 60,వేలు కిరణ్ 60 వేలు క్రాంతి కిషోర్ 42 వేలు సహారా బేగం 22 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, రామంత పూర్ డివిజన్ అధ్యక్షుడు ఎండి రఫీక్, కాంగ్రెస్ యూనియన్ నాయకులు ప్రకాష్ రెడ్డి , రామంతపూర్ డివిజన్ వర్కింగ్‌వల్లపు శ్రీకాంత్ యాదవ్, లింగంపల్లి రామకృష్ణ, సందీప్,భాస్కర్,సాగ శ్రీధర్,సతీష్‌గౌడ్,మహేష్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి ,అమర్ , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఐవోల్టేజ్ పాలిటిక్స్! ప్రధాన పార్టీల కొత్త ప్లాన్స్ ఇవేనా?

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:**విమర్శలు, ప్రతి విమర్శలు కౌంటర్లు... ఎన్కౌంటర్లతో ఇప్పటివరకు సాగిన తెలంగాణ రాజకీయం ఇక కొత్త ట్రాక్లోకి వెళ్లబోతుంది. తెలుగు వారి కొత్త ఏడాది ఉగాది తర్వాత అంతా ఆఫీస్ టు ఫేస్.. నెట్టు నెట్టు అనేలా ఐ వోల్టేజ్ పాలిటిక్స్ సాగబోతున్నట్లు తెలుస్తుంది, ఈ మేరకు ఇప్పటికి ప్రధాన పార్టీలు తమ కొత్త వస్త్రాలను సిద్ధం చేసుకుంటుంటే వాటిని ఎదుర్కొనేందుకు ప్రత్యర్థులు కౌంటర్ ప్లాన్లు రెడీ చేసుకుంటున్నాయి. కాంగ్రెస్కు ఇచ్చిన ఏడాది గడువు ముగిసిపోవడంతో ప్రతిపక్ష బి ఆర్ ఎస్, బిజెపిలు. అధికార పక్షంపై సై అంటే సై అనేలా రాజకీయం చేసేందుకు సై అంటున్నారు. మూడు ప్రధాన పార్టీల మధ్య పొలిటికల్ వారి నేపథ్యంలో ఈసారి ఉగాది పొలిటికల్ పంచాంగంలో ఇలాంటి తనను యూటర్న్ మారే లాంటి లిస్టులు ఉండబోతున్నాయి అనేది ఇంట్రెస్ట్ గా మారింది.

**మంత్రివర్గ విస్తరణకు ప్రజాక్షేత్రంలోకి...**

ప్రజాక్షేత్రంలోపార్టీ కార్యక్రమాలను స్పీడ్ ఆఫ్ చేసేందుకు అధికార కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తుంది.సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న మంత్రి వర్గ విస్తరణను దాదాపు ఉగాది నాటికి అటు ఇటుగా పూర్తిచేసి పార్టీ ప్రభుత్వ పరంగా కొత్త జోష్ నింపేందుకు కసరత్తు చేస్తుంది. నామినేటెడ్ పదవులు పిసిసి కార్యవర్గ కుర్చీలు చేసి పార్టీ క్యాడర్‌లో ఉత్సవం నింపాలని చూస్తోంది.రాష్ట్రానికి కొత్తగా వచ్చిన ఏఐసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సైలెంట్గా తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నారు. ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిట్టుకొడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా స్టేట్ పాలిటిక్స్ ను రంజుగా మార్చేందుకు హస్తం పార్టీ అవసరమైన రాముడు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది.



**బి ఆర్ ఎస్ నేత కేసిఆర్ నయా స్కెచ్.**

బి ఆర్ ఎస్ సైతం ఉగాది అనంతరం సరికొత్త కార్యాచరణతో ముందుకు సాగబోతున్నట్లు తెలుస్తుంది ఉగాది కంటే ముందే ఆ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు కారు పార్టీ సిద్ధం అవుతున్నది.పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేదికగా పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ కెసిఆర్ కీలక మిషన్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వ వైఫల్యాలు నిర్ణయాలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తున్న అధినేత కేసిఆర్ ప్రజాసేత్రానికి దూరంగా ఉండటం గులాబీ పార్టీకి పెద్ద మైనస్ అనే నాకు వినిపిస్తుంది.దీనితో పార్టీ ప్లీనరీ తర్వాత నయాసికల్స్ తో కేసీఆర్ పార్టీని ముందుకు తీసుకుపోతున్నారని చర్చ గులాబీ పార్టీలో వినిపిస్తుంది.అధికార కాంగ్రెస్ రౌండప్ చేసేలా కొత్త కార్యచరణను సిద్ధం చేసుకుని ఉగాది తర్వాత ఆచరణలో పెట్టి పెట్టేందుకు గట్టి ప్రయత్నాలు ఉండబోతున్నట్లు చర్చ జరుగుతుంది.

**బిజెపిని ఊరిస్తున్న కొత్త బాస్ పోస్ట్.**

తెలంగాణ బిజెపిలో రోజురోజుకు కొత్త ఊపు కనిపిస్తుంది అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో తన కెపాసిటీని పెంచుకుంటూ వస్తున్న బిజెపిలో కొత్త బాస్ అంశం ఇప్పటికీ పూరిస్తుందని ఉంది. రాష్ట్ర రథసారధిగా కొత్త వ్యక్తి నియామకం దాదాపు ఖరారు అయిందని ఏ క్షణమైన రాష్ట్ర అధ్యక్షుడు పేరును పార్టీ పెద్దలు అనౌన్స్ చేస్తారని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇది జరుగుతే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ విజయాలతో జోరు మీదున్న కమలం పార్టీలో కొత్త అధ్యక్షుడు నియామకం ఆసక్తిని పెంచుతుంది. ఈ విషయంలో చాలా కాలంగా ఏకాభిప్రాయం కోసం ప్రత్యమ్నాయాలు చేస్తున్న బిజెపి. సుధీర్ గా కసరత్తు సంప్రదింపుల అనంతరం కొత్త అధ్యక్షుడు పేరును ఉగాది వరకు ప్రకటించనున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర నేతలకు ఇప్పటికే అమిత్ షా టార్గెట్ విధించారు ఇటీవల తనతో భేటీ అయిన రాష్ట్ర నేతలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం తద్వారా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కించుకోవడమే టార్గెట్గా పెట్టుకోవాలని స్టేట్ లీడర్స్కు నిర్దేశించి పుడం వేశారు. ఈ నీపేదంలో రాష్ట్ర బిజెపి కొత్త బాస్ నియామక ప్రక్రియ జరిగితే కాంగ్రెస్ టీఆర్ఎస్ పై బిజెపి సరికొత్త ఉత్సవంతో రాజకీయం సాగించనుందని చర్చ జరుగుతుంది.

## విద్యార్థులకు సాయం చేసిన కంపెనీ ప్రతినిధులను అభినందించిన డీఈఓ



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం:**సంగారెడ్డి జిల్లా కంది మండలం కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఓడిఎఫ్ సహకారంతో పోషక ఆహారాన్ని అందించేందుకు కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివో మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు పోషకాహారం కూడా తప్పనిసరి అని విద్యార్థులకు అలాంటి సేవలు అందించడం అభినందనీయమని కంపెనీ ప్రతినిధులను అభినందించారు. ప్రతి ఏరియాలో ప్రతి వాడలో ఇలాంటి కంపెనీలు విద్యార్థులకు తోచినంత సహాయం చేస్తే బాగుంటుందని ఆయన ఆ యొక్క కంపెనీ అధికారులను కోరారు. విద్యార్థులు చదువుకునే వృత్తిలో ఉన్న వారికి సాయం చేయడం సంతోషకరమైన ఓడిఎఫ్ సహకారంతో పోషకారాన్ని అందించే కార్యక్రమంలో ఓడీయోప అధికారులు తెలిపారు. చిన్నతనంలో కష్టమంటే ఏందో తెలవని పరిస్థితిలో చదువుకుంటున్నటువంటి విద్యార్థులకు ఈ సాయం చేసిన తప్పని పరిస్థితి తప్పకుండా వారికి మేలు జరుగుతుందని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంఈఓ జోగప్ప కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

## రక్తదానం నిర్వహించడం అభినందనీయం సంగారెడ్డి పట్టణ సీఐ రమేష్



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ పదవి తీమాణిక్యం:**సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కుమారుని వర్ధంతి సందర్భంగా రక్తదానం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని సంగారెడ్డి పట్టణం సీఐ రమేష్ తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ కుమారుని ద్వితీయ వర్ధంతి సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సిపిఎం నాయకులు చుక్క రాములు మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలపై వెళ్తూ ట్రాఫిక్ నిబంధనలను పాటించని లని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్క రాములు పాల్గొన్నారు. ఇలాంటి అప్పుడు సిఐ రమేష్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం నిర్వహించడం మహా అద్భుతమని అభినందనీయమని ఆయన తెలిపారు. ఒకరికి ఒకరు సాయం చేసుకోవడం సిపిఎం పార్టీకే చెల్లుతుందని ఆయన తెలిపారు. కొందరు నిజాయితీగా మరికొందరు అసానంతో కార్యక్రమాలు చేపడతారు కానీ నిజాయితీగా చేపట్టినటువంటి కార్యక్రమాలు ముందుకు వస్తాయని ఆయన తెలిపారు. విలయింతవరకు ప్రతి ఒక్కరూ రక్తదాన శిబిర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు.

# విద్యుత్ ఆదికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం




**నాగర్ కర్నూలు జిల్లా మార్చి 26,**
:కల్వకుర్తి బస్టాండ్ వెనుక ప్రక్కన ఉన్న విద్యుత్ వినియోగ దారుల సేవా కేంద్రానికి రోజు వందల మంది విద్యుత్ బిల్లులు చెల్లించడానికి వస్తూ ఉంటారు. ఈ ఆఫీస్ వెనుక భాగంలో ఉన్నా ట్రాన్స్ఫార్మర్ ల కింది భాగంలో అనేక ఎండి పోయిన చెట్లు, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి ఉంది. వీటి దగ్గరలో అనేక మంది చిరు వ్యాపారులు, జీవనం సాగిస్తుం టారు. నిత్యం రద్దీగా ఉన్న ఈ ప్రాంతంలో,ఎండలు తీవ్రంగా ఉన్న ఈ సమయంలో ఏదైనా అగ్ని ,ప్రమాదం సంభవిస్తే, అనేక ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, జరుగుతుంది. విద్యుత్ సరఫరా నిలిచి పోతుంది. తక్షణమే కల్వకుర్తి ఏఈ స్పందించి తగు చర్యలుతీ సుకోవాలని, జరగబోయే ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ముస్లింలకు బీజేపీ రంజాన్ తోఫా



**ఢిల్లీ : మార్చి 27,**
దేశవ్యాప్తంగా 32 లక్షల పేద ముస్లింలకు రంజాన్ తోఫా ఇవ్వడానికి 32 లక్షల కిట్లు రెడీరేపు ఢిల్లీలో కిట్ల పంపిణీని ప్రారంభించనున్న బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా సౌగాత్ ఈ మోదీ క్యాంపెయిన్ పేరుతో పంచనున్న బీజేపీ మైనారిటీ మోర్చా పురుషులు, స్త్రీలకు బట్టలు, సేమియా, ఖర్జూర, ఎండు ఫలాలు, చక్కెర ఇతర వస్తువులు ఉండనున్న కిట్లు

# మల్లెలతీర్థం వల్లే ఎస్ఎల్ బీసీ ప్రమాదం



**తెలంగాణ : మార్చి 27,**:ఎస్ ఎల్ బీసీ టన్నెల్ ప్రమాదానికి మల్లెలతీర్థం జలపాతమే కారణమని నిపుణులు అనుమా నిస్తున్నారు. ఆ జలపాతం నీరే ఊటనీరుగా మారి సొరంగం పైకప్పును కూల్చేసినట్లు గుర్తించారు. దేవాదుల ప్రాజెక్టును చలివాగు ముంచేసినట్లుగానే ఈ ప్రాజెక్టును మల్లెలతీర్థం ముంచేసింది. టన్నెల్లోకి నిమిషానికి 3 వేల లీటర్ల ఊట రావడానికి కారణం ఇదే. ఇక్కడికి వచ్చే సీఫేజీ శ్రీశైలం రిజర్వాయర్స్ కాదని వాటర్ ఫాల్ నుంచి వస్తోందని నిర్ధారించారు.

# గ్రామ దేవత శ్రీ పోచమ్మ అమ్మవారి పోత రాజు స్వామి విగ్రహ ప్రతిస్థాపనకు అందరు ఆహ్వానితులే



**బెజ్జూర్,:మార్చి 26,**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాబెజ్జూర్ మండల కేంద్రంలోని లంబాడిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని లంబాడి గూడలో 27మార్చి 2025,గురువారం ఉదయంగ్రామ దేవతశ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిస్థాపన కలదు,అధిక సంఖ్యలో భక్తులందరుమంగళ హరతులతో దేవాలయానికి విచ్చేసికార్యక్రమం విజయవంతం చేయగలరని గ్రామ దేవత పోచమ్మ దేవస్థానఆలయ కమిటీఒక ప్రటనలోతెలిపారు.

# రంజాన్ సందర్భంగా పాత కొత్త ఈద్గాలను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**నాగర్ కర్నూల్ జిల్లా :మార్చి 26**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని పాత, కొత్త ఈద్గా ల వద్ద పనులను కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి పరిశీలించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలనీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్మల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు శానవాజ్ ఖాన్, ఎజస్,, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమ కాంత్ రెడ్డి, మసూద్, మున్సిపల్ కమీషనర్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# పోత్కపల్లి గ్రామం నుండి వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నవోదయకు ఎంపిక



**ఓదెల: మార్చి 26,** :పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో స్థానికంగా ఉన్న వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రతి సంవత్సరం లాగే నవోదయ సీటు ఎంపిక కావడం జరిగింది. సిరిశేటి వసికర్ తండ్రి రమేష్. చొప్పదండి నవోద యలో సీటు ఎంపిక అయినాడు . గత తొమ్మిది సంవత్సరాలలో, 2016-17 నందు ఒక్కటి, 2018-19 నందు ఒక్కటి , 2020-21 నందు ఏకంగా ఐదు సీట్లు, 2023-24 ఒక్కటి , 2024-25 నందు ఒక్కటి సీటు సాధించి గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు, వారి నైపు ణ్యాలకు నిదర్శనంగా నిలుస్తుంది. వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రతి సంవత్సరం కూడా ఇలాగే సీటు సాధించడానికి గట్టి ప్రయత్నం చేస్తున్నామని, పాఠశాల ప్రిన్సిపాల్ మ్యాడగోని కిషన్ గౌడ్, అధ్యాపక బృందం తెలుపడమైనది. నవోదయ సాధించిన విద్యార్థి సిరిశెటి వసికర్ ను ప్రిన్సిపాల్, అధ్యాపక బృంద అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎండిన పంట పొలాలను పరిశీలించిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి



**జోగులాంబ గద్వాల అలంపూర్. మార్చి 26 ఆర్టిఐ నిఘా న్యూస్**
:ప్రభుత్వ వైఫల్యంతోనే గ్రామాల్లో పంటలు ఎండిపోయాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండలం కొండా పురం, వెంకటాపురం,ఉమీత్యాల గ్రామాలకు ర్యాలంపాడు రిజర్వాయర్ నుంచి 104 ప్యాకేజ్ కింద సాగునీరు రాక ఎండిన వరి పొలాలను గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలి ంచి ,రైతులతో మాట్లాడి,జిల్లా కలెక్టర్ బి య్ . సంతోష్ ఎస్ ఈ .రహిముద్దీన్ తో చారవాణి ద్వారా మాట్లాడారు. అనంతరం, జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.రాష్ట్రంలో నీరు సరఫరాలో ప్రభుత్వం రైతాంగానికి ఇబ్బందులు కల్గించడం వల్ల ఎక్కువ పంటలు ఎండిపోతు న్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీల్లో ఏ పథకం కూడా సవ్యంగా సాగడం లేదనన్నారు. రైతు భరోసా,రైతు రుణమాఫీ పథకాలు ప్రభుత్వం చెబుతున్న ప్రకారమే అట్టర్ ఫ్లాఫ్ అయ్యాన్నారు.ఏ గ్రామంలో చూసినా భరోసా,రుణమాఫీ అందని రైతులు కోకొల్లలుగా ఉన్నారన్నారు. వీటికి తోడు మళ్లీ వేసిన పంటలు సహితం ఇలా నీళ్ల కరెంటు సమస్యలతో ఎండిపోతుంటే రైతుల బాధలు చెప్పనలవి కాదన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 448 మంది అన్నదాతలు ప్రభుత్వ నిర్వాకం వల్ల బలవన్మరణాలకు పాల్పడ్డారన్నారు.ఇంత జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు ఆర్థిక,వ్యవసాయ, విద్యుత్‌శాఖల సమన్వయంతో పని చేస్తే. గ్రామాల్లో ఒక్క పంట కూడా ఎండిపోయేది కాదని, అలాగే రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలు సక్రమంగా అమలు జరిగినా రైతుల మరణాలు ఉండేవి కాదన్నారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు సీఎంకు మాజీ సీఎంపై దుమ్మెత్తి పోయడం తప్పా మరొకటి లేదన్నారు.ఎండిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,మాజీ గ్రంథా లయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,మోనేష్,అంగడి బస్వ రాజు,పటేల్ జనార్దన్ రెడ్డి,డి.శేఖర్ నాయుడు,ఎస్.రాము నాయ ుడు,శ్రీ రాములు,బిచుపల్లి,కురువ పల్లయ్య,బాసు గోపాల్, వెంక టేష్ నాయుడు,రాయపురం వీరేష్,కృష్ణ రెడ్డి,నక్క రవి, కిషోర్,నరసింహులు,మద్దిలేటి,వీరెష్ గౌడ్,ముని మౌర్య, తిరుమల్లేష్,ప్రహ్లాద్,చిన్న,సామెల్,ఆంజనేయులు,చిన్న హను మంతు,కృష్ణ,అనిల్,నాయుడు,నల్ల గట్టు రాముడు,కామేష్ మరి యు పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీనియర్ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్ తండ్రికి ఘన నివాళి



**ఓదెల: మార్చి 26,** : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన తెలంగాణ సీనియర్ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, కందుల శ్రీనివాస్, తండ్రి కందుల వెంకటయ్య చిన్నకర్మ సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల పోరం జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి జిల్లా మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దొడ్ల బాపూరావు, పెండం చేరాలు, మేక శ్రీనివాస్, పిట్టల శివకుమార్, కందుల అశోక్, దొడ్ల కోటేష్, గాన్ల శ్రీనివాస్, సాదినేని శ్రీధర్, కందుల అభిలాష్, కందుల రిషిత్ కుమార్, కందుల అనిల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న విత్తనాల కంపెనీ వినూత్న ప్రచారం

**-ఏకంగా మొక్కజొన్న కంకులతో రైతు పాఠశాల నిర్మాణం**
**-పర్యాటకులను ఆకర్షిస్తున్న మొక్కజొన్న రైతు పాఠశాల**



**చెన్నారావుపేట: 26 మార్చి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలోని ఓ రైతు మక్కజొన్న చేనులో ఏకంగా మొక్కజొన్న కంకులతో రైతు పాఠశాలను నిర్మించారు. వివరాల్లోకి వెళితే చెన్నారావుపేట-కోనాపురం ప్రధాన రహదారి పక్కన కోనా పురం గ్రామానికి చెందిన పున్నం నర్సయ్య వేసిన మొక్కజొన్న విత్తనాలు అధిక దిగుబడి రావడంతో కంపెనీ ఏకంగా ప్రచారం నిమిత్తం చేనులోనే మొక్కజొన్న కంకులతో పాఠశాల నిర్మించింది. దీంతో ఇటు కంపెనీకి ప్రచారం మరియు ప్రయాణికులకు పర్యటన కేంద్రంగా మారింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి మొక్కజొన్న కంకులతో నిర్మించిన పాఠశాలను వీక్షించడానికి రైతులు, కుటుంబంతో ప్రజలు తరలివస్తున్నారు.బుధవారం
ఆ కంపెనీ రైతు ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు పున్నం నర్సయ్యను కంపెనీ అధికారులు శాలువా కప్పి సత్కరించారు.అనంతరం రైతు మాట్లాడుతూ: డికాల్బ 9216 విత్తనాలు తను సాగు చేసే రెండు ఎకరాలలో వేశానని, తద్వారా అధిక దిగుబడని తీసుకువచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ అధికారులు, గ్రామ రైతులు, కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడులో జిల్లాస్థాయి క్రికెట్ కబడ్డీ వాలీబాల్ టోర్నమెంట్




**గుర్రంపోడు: మార్చి 26** :శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 8వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవ జాతర సందర్భంగా నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో ఈనెల 28వ తేదీ నుండి జిల్లాస్థాయి క్రికెట్ కబడ్డీ వాలీబాల్ టోర్నమెంట్ జరుగు తాయని ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై పసుపులేటి మధు పాల్గొని క్రీడలను ప్రారంభిస్తారని నిర్వా హకులు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు వివరాలకు క్రికెట్ వెలుగు సత్యనారాయణ 9908460137, షేక్ మౌలాన 9676523256, కబడ్డీ లోకేష్ 9133904844, గణేష్ 7997195422, వాలీబాల్ అజయ్ కుమార్ 9550274240, స్వామి 8008923680 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# అల్లంపూర్ హుండీ లెక్కింపు



**జోకులాంబ గద్వాల అలంపూర్ మార్చి 26**
:అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయము నందు బుధవారం 26.03. 2025 నాడు నిర్వహించిన 106 రోజులకు సంబంధించిన హుండీ లెక్కింపు నందు అమ్మవారి హుండీ ద్వారా రూ.60,76,562-00, స్వామి వారి హుండీ ద్వారా రూ.11,79,888-00, అన్నదాన సత్రం హుండీ ద్వారా రూ. 38,889-00 మొత్తం కలిపి రూ.72,95,339-00 ఆదాయం వచ్చినది. విదేశీ కరెన్సీ - వచ్చినవి.మిశ్రమ బంగారు 56 గ్రాములు, మిశ్రమ వెండి 222 గ్రాములు వచ్చినది. ఈ హుండీ లెక్కింపు సహాయ కమీషనర్, దేవాదాయ శాఖ, మహబూబ్ నగర్ మధనేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమము నందు ఆలయ ఈ.ఓ. పురేందర్ కుమార్, ఛైర్మెన్ బి. నాగేశ్వర్ రెడ్డి, ధర్మకర్తలు జి. వెంకటేశ్వర్లు, ఆలయ అర్చక మరియు సిబ్బంది, భక్తులు, గద్వాల్, వనపర్తి, కొత్తకోట, కర్నూలుకు చెందిన వివిధ సేవా సంస్థల పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ మహాత్మా గాంధీ ఉపాధి హామీలో పనిచేస్తున్నకూలీలకు వసతులు కల్పించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్,:మార్చి 26**
మరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని,వ్యవసాయ కార్మిక సంఘం ముంజం ఆనంద్ కుమార్ అన్నారు. 26 .మార్చి 2025 బుధవారం రోజున ఇస్ గాం గ్రామంలో జరుగుతున్న టువంటి ఉపాధి పనిని పరిశీలించి కూలీలతో మాట్లాడుతూ వేసవికాలంలో కూలీలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా రోజుకు కనీస వేతనం 600 ఇవ్వాలనని, పని ప్రదేశంలో టెంట్లు మంచినీటి సౌకర్యం,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని,ఎండ వేడిమితో కూలీలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పనిచేసిన వారం రోజుల్లో కూలీలకు వేతనాలు ఇవ్వాలని, వెంటనే అధికారులు స్పందించి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.లేనిచో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీలను సమీ కరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పండుగ రాజేష్ తో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల 10వ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు, జ్యూస్ పంపిణి

**పెంచికల్ పేట్.ఎస్సై కొమరయ్యఆధ్వర్యంలో**



**పెంచికల్ పేట్:మార్చి 26,**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో ఎస్సై కొమురయ్య, పి.ఈ.టి తిరుపతిలు జ్యూస్ పంపిణీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వేసవికాలం, పరీక్ష సమయం నేపథ్యంలో విద్యార్థులకు జ్యూస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం తో అధిక లాభాలు :రైతు సువ్వాడ గణేష్



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,మార్చి 26,**
పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం మోకాస మామిడిపల్లి కి చెందిన రైతు సువ్వాడ గణేష్ తన అయిదున్నర ఎకరాల లో పామాయిల్ పంటతో పాటు అంతర పంటలు గా బొప్పాయి, వంగ,క్యాబేజి,వేరుశెనగ,వక్క, కోకా,కొబ్బరి వంటి పంటలను సేంద్రియ వ్యవసాయం ద్వారా పండిస్తూ సంవత్సర కాలం ఆదాయం పొందుతున్నారు.రసాయన ఎరువులు వాడుక వలన భూమి పాడవుతుంది.రైతు స్వతంత్రంగా ఆలోచించి అంతర పంటలు సాగు చెయ్యాలని,ప్రభుత్వం తరుపున మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని మీడియా ద్వారా తన విజయ గాథ ను రైతులకు,ప్రజలకు సువ్వాడ గణేష్ వివరించారు.

